# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 24 జనవరి, 2026 | పేజీలు :08


## ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలి: కలెక్టర్




**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అధికారులు, కార్యాలయ ఉద్యోగులతో కలెక్టర్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంవత్సరాలు 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## నమ్మిన సిద్ధాంతం కోసం
# పోరాడిన వ్యక్తి చంద్రబోస్

### ఎమ్మెల్యే, మేడిపల్లి సత్యం




**ప్రజాపక్షం/కరీంనగర్:** బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం ద్వారా స్వాతత్ర్యం సిద్ధిస్తుందని నమ్మి ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థను స్థాపించి, అనేకసార్లు జైల్లో నిర్బంధించిన నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని సుభాష్ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం పలువురు నేతలతో కలిసి సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధులు, అఖిలభారత కాంగ్రెస్ కు రెండుసార్లు అధ్యక్షులుగా వ్యవహరించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తలిపారు. నేడు వారి ఆశయాలను వారి సిద్ధాంతాలను నేటి యువత పునికి పుచ్చుకోవాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ వారి ఆశ సాధన కోసం కృషి చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పక్షాన ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేశం, బానోతు శ్రావణ్ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, గంట కళ్యాణి శ్రీనివాస్, కుర్ర పోచయ్య, అమీర్, చర్ల పద్మ, రోళ్ళ సతీష్, ముల్కల కవితయోన, ఫజల్, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**నేతాజీ ఆశయాలను కొనసాగిస్తాం, అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ నేతాజీ జయంతిని పురస్కరించుకొని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు కలసి మంచిర్యాల చౌరస్తా నుండి సుభాష్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు పులమాలవేశారు. మహనీయుని ఆశయ సాధన కోసం కృషి చేస్తామని బండారి శేఖర్ తెలిపారు.

**నేతాజీ పోరాట పటిమ నేటి యువతకు స్ఫూర్తిదాయకం:** దేశ స్వేచ్ఛ కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన నేతాజీ పోరాట పటిమ..ఆదర్శాలు నేటి యువతకు దిక్సూచి స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామానికి ప్రాణం పోసిన మహానాయకుడు, అగ్నిపర్వతంలాంటి దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆ మహనీయుడి విగ్రహానికి రాజేందర్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు.

# పోషకాహారం నిత్యం తీసుకోవాలి

### సిరిసిల్ల అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీలో టీబీ పేషెంట్లకు పోషకాహార కిట్ల పంపిణీ
### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** టీబీ పేషెంట్లు కచ్చితంగా నిత్యం పోషకాహారం తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా జిల్లాలోని అన్ని పీహెచ్ సీలు, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవఖానాల్లో ఆరోగ్య పరీక్షలు చేస్తారని వివరించారు. అలాగే మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రతి నెలా రూ. వెయ్యి సహాయం అందిస్తున్నారని వెల్లడించారు.

పేషెంట్లు కచ్చితంగా మందులు వాడుతూ.. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. టీబీ నియంత్రణకు నిక్షయ మిత్ర ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పట్టణాలు, మండలాల్లో కలిపి మొత్తం 353 మందికి పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత, ఐఎంఏ అధ్యక్షురాలు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.






### 'కొండగట్టు' అంజన్న ఆలయ అర్చకులు
# విధులు బహిష్కరణ

ప్రజాపక్షం/మల్యాల : రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ ఈవో శ్రీకాంత రావు వైఖరికి నిరసనగా అర్చకులు తమ విధులు బహిష్కరించి ఆలయ ప్రధాన ద్వారం ముందు శుక్రవారం ధర్నాకు దిగారు.ఆలయ అర్చకులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా ఆ పార్టీకి చెందిన నాయకులు ,స్థానిక ఎమ్మెల్యే, ఆలయ సూపరిండెంట్ అనుమతితో శుక్రవారం కొండగట్టు అంజన్న ఆలయం లోప్రత్యేక పూజలు నిర్వహించారు.అదే సమయంలో ఈవో శ్రీకాంతరావు ఆలయంలోకి ప్రవేశించి రాజకీయాలు చేస్తున్నారా అని తమ పై తీవ్రంగా మండిపడడం తో పాటు దురుసుగా ప్రవర్తించి సస్పెండ్ చేస్తామని బెదిరించారని అర్చకులు తెలిపారు.తమ మనోభావాలు దెబ్బతీయ గలిగే విధంగా మాటలు మాట్లాడినందుకు గాను ఈవో వైఖరికి నిరసనగా తమ విధులను బహిష్కరిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈవో వైఖరి పై ఇప్పటికే మంత్రికి ,స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు . స్థానిక ఎమ్మెల్యే,సర్పంచ్ మధ్యవర్తిత్వం వహించడం తో తాము విధుల్లోకి చేరుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో అర్చక బృందం, సర్పంచ్ ఆదిరెడ్డి, మల్యాల సీఐ నీలం రవి,ఎస్ఐ నరేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు .

# సునీల్‌రావు...నీవు మాట్లాడే విధానం బాగాలేదు

**ప్రజాపక్షం/కరీంనగర్:** సనీల్ రావు నీవు మాట్లాడే బాష బాగో లేదని, కాంగ్రెస్ నేత రాజేందర్ రావు గురించి మాట్లాడిన తీరు మార్చుకోవాలని టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ములకల ప్రవీణ్ అన్నారు. కరీంనగర్ లోని డిసిసి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సునీల్ రావు మాట్లాడిన విధానం సరైంది కాదని, నీ రాజకీయ ప్రస్తావన ఎక్కడి నుండి మొదలైందో గుర్తుంచుకోవాలని, దివంగత వెలిచాల జగపతిరావు వెంట తిరిగి ఆయన పెట్టిన భిక్షతో నేడు నీవు ఈ స్థాయికి వచ్చినావని, ఇప్పుడు ఆయన కుమారుడు రాజేందర్ రావు పై ఇష్టారీతిన విమర్శలు చేస్తున్నావ్.. ఇది మంచిది కాదని అన్నారు. మేయర్ గా నగర అభివృద్ధికి చేసింది ఏమిటి..? నీ వెంట తిరిగిన మాజీ కార్పొరేటర్లే స్మార్ట్ సిటీ నిధులు తిని అవినీతికి పాల్పడ్డావని విమర్శలు చేస్తున్నారని అన్నారు. మచ్చలేని రాజేందర్ రావు ను విమర్శించడం నీకు సరికాదని అన్నారు. ఇకపై అవాకులు చెవాకులు పేలితే



కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు కుంభాల రాజు కుమార్, సిరికొండ శివప్రసాద్, ఇరుమల్ల మల్లేశం పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం/గంగాధర:** వసంత పంచమి సందర్భంగా గంగాధర మండలంలోని చెర్లపల్లి(ఆర్) గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ అంజలి ఆద్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎట్టెపు కనుకయ్య హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా కనుకయ్య మాట్లాడుతూ మొదటి ఆరు నెలల పాటు తల్లిపాల ప్రాముఖ్యత, బిడ్డకు 6 నెలలు నిండిన తర్వాత అనుబంధ ఆహారం అవసరంపై తల్లులు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నేరెళ్ల అయిలయ్య, రాములు, అమిరిశెట్టి లత వెంకటేష్, జవ్వాజి సంతోష్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ మీటింగ్

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధరలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స లెక్చరర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ సత్యనారాయణ సక్సెస్ సాధించిన పూర్వ విధ్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. కళాశాల అభివృద్ధ కొరకు విలువైన సూచనలు సలహాలను ఇవ్వాలని కోరారు. ఈ సంధర్భంగా విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డు రిపోర్టును తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా సయ్యద్

**ప్రజాపక్షం/హుజురాబాద్ :**హుజురాబాద్ పట్టణ పురపాలక సంఘానికి నూతన మున్సిపల్ కమిషనర్‌గా సయ్యద్ ముసబ్ అహ్మద్ శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపాలిటి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మున్సిపాలిటి పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతామని తెలిపారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని రాఘవపేట గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కాగా వేడుకల్లో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సర్పంచ్ తోట శ్రీనివాస్ పాల్గొని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో బైరి రవికుమార్, సిద్దయ్య నారాయణ, నగేష్ ,సురేష్ ,రమేష్ ,నరసయ్య ,తదితరులున్నారు.

## యువ ప్రతిభను ప్రోత్సహించడంలో టిజిఐసి కీలకపాత్ర




**ప్రజాపక్షం/కరీంనగర్:** యువత ప్రతిభను ప్రోత్సహించడంలో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (టిజిఐసి) కీలక పాత్ర పోషిస్తున్నదని, వారి ఆవిష్కరణలు పోటీ మార్కెట్ కు తట్టుకునే విధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాలో ఉన్న ఔత్సాహిక ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులను ప్రోత్సహించడంలో భాగంగా తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ కరీంనగర్ లోని ఐటీ టవర్ లో ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సదస్సుకు కరీంనగర్, సిద్దిపేట, మంచిర్యాల, భూపాలపల్లి, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల నుండి 60కి పైగా ఔత్సాహిక వ్యవస్థాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. నిధుల సేకరణ, వ్యాపార విస్తరణ, మార్కెటింగ్ మెళకువలకు సంబంధించి తమకున్న సందేహాలను నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకున్నారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆవిష్కరణ సవాలతో కూడినదని, వాటిని అమలు చేసే సమయంలో ఎన్నో అడ్డంకులు, లోపాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. వాస్తవ ప్రపంచానికి తగినట్లుగా ఉత్పత్తిని తీర్చిదిద్దడం చాలా అవసరమని తెలిపారు. తెలంగాణలో యువత సృజనాత్మకత కొదువ లేదని, సరైన మార్కెట్ తోడైతే అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఐసీ సీఈవో మేరాజ్ ఫహీమ్, కమ్యూనికేషన్ మేనేజర్ బుద్ధవరపు వాణి పాల్గొన్నారు.

## రైల్వే కాంట్రాక్టు కార్మికులకు చెల్లింపులు జరపాలి



**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం రైల్వేస్టేషన్ సి.అండ్.డబ్ల్యు. డిపోలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు బోనస్, అలవెన్స్‌ల చెల్లింపులతో పాటు ఎన్.హెచ్.లను వర్తింపజేయాలని కోరుతూ ద.మ.రై. సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజినీర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేసినట్లు ద.మ.రై. మల్టిపుల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రామగుండం ఏరియా అధ్యక్షులు కన్నూరి సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి చిగురు కుమారస్వామిలు తెలిపారు. గతంలో కొందరికి మాత్రమే చెల్లింపులు జరిపి మిగతా వారికి చెల్లించకుండా నిలిపివేసిన విషయమై అధికారులు, కాంట్రాక్టర్లకు పలుమార్లు ఫిర్యాదులు చేయగా, వారు హామిలు ఇచ్చినప్పటికి చెల్లింపుల విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్నట్లు తెలిపారు. బోనస్ చెల్లింపు సవరణ చట్టం ప్రకారం ప్రతి కాంట్రాక్టు కార్మికుడికి బోనస్ చెల్లించాలని, రైల్వేలో కాంట్రాక్టు కార్మిక వ్యవస్థ ప్రారంభమై దశాబ్దమౌతున్న కార్మికులకు నేటికి కూడ ఎన్.హెచ్. వర్తింపజేయలేదన్నారు.

## చేయి చేయి కలుపుదాం.. కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం



**ప్రజాపక్షం/కరీంనగర్:** అందరం కలిసి చెయ్యి చెయ్యి కలుపుదాం. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో రాజేందర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రే రాజు లావణ్య దంపతులు డివిజన్ నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కర్రే రాజు లావణ్య తో పాటు పార్టీలో చేరిన వారందరికీ రాజేందర్ రావు కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్ రావు మాట్లాడుతూ రాజుకు డివిజన్ లో మంచి పేరు ఆదరణ ఉందని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలను సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి రహిత పాలన అందిస్తుందని కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ గెలిపించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి తీరుతామని రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్లు అర్ష మల్లేశం మల్లికార్జున రాజేందర్ నాయకులు కర్రె లావణ్య, కర్రే బీరయ్య మల్లేశం 63వ డివిజన్ నుంచి మహిళలు ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**బిజెపి నుంచి కాంగ్రెస్లో చేరిన దుగ్గు మహేందర్ నిహారిక:** కరీంనగర్ లోని 35వ డివిజన్ కు చెందిన దుగ్గు మహేందర్ హారిక బిజెపి నుంచి రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాష్ ఆకుల ఉదయ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ముఖ్య నేతలు మున్నూరు కాపు సంఘం నాయకులు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నేత కొత్త అనిల్**
కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ నేత, 50వ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త అనిల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనిల్ తో పాటు ఎస్ గోపి కొత్త అరవింద్ సాయిళ్ళ శ్రీనివాసు తో పాటు పలువురు కాంగ్రెస్ లో జాయిన్ అయ్యారు. వారికి రాజేందర్ రావ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## విద్యార్థినుల్లో మర్షల్ ఆర్ట్స అత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుంది

**ప్రజాపక్షం/శంకరపట్నం:** విద్యార్థినులలో మార్షల్‌ఆర్ట్స్ ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుందనీ హుజురాబాద్ ఏసిపి మాధవి అన్నారు. హనుమకొండలో జరిగిన నేషనల్ లెవల్ కరాటే ఓపెన్ చాంపియన్ షిప్‌లో శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థినిలు ఊకంటి సన్నిహిత,ఊకంటి శ్రీహిత అనే అక్క చెల్లెలు బంగారు, వెండి పథకాలు సాదించారు.కాగా శుక్రవారం హుజురాబాద్ లో జరిగిన రోడ్డు సేఫ్టీ, షీ టీమ్, సైబర్ క్రైమ్ అవగాహన సదస్సులో హుజురాబాద్ ఏసిపి మాధవి, ఆర్డీవో రమేష్‌లు విద్యార్థులను అభినందించి సత్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు చిన్న వయస్సు నుంచే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా మానసికంగా, శారీరకంగా వారికి ఎదురయ్యే సమస్యలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొంటారని మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల ఆత్మ రక్షణ కోసం ఎంతగానో తోడ్పడుతుందన్నారు.

## గీర్వాణి పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

**ప్రజాపక్షం/చొప్పదండి:** పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ మాట్లాడుతూ సరస్వతి మాత పుట్టిన రోజు సంధర్భంగా ఈ వసంత పంచమి ఉత్సవం జరుపుకుంటామని, అక్షరాభ్యాసానికి అతి ముఖ్యమైన దినమని, పిల్లలకు అక్షరాభ్యాసం చేయిసతే విద్యాభివృద్ధి కలుగుతుందనన్నారు. అనంతరం నూతన విధ్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో కో ఆర్డినేటరలు నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు, తల్లిదండ్రులు, విధ్యార్థులున్నారు.

## నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల కేంద్రంలో అడహాక్ కమిటీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ అద్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ సమాచార ఐటి శాఖా మంత్రి వర్యులు యువ నాయకుడు నారా లోకేశ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అడహాక్ కమిటీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బైరి తిరుపతి, కోమల్ రెడ్డి, కదిరె కొమురయ్య, దసారపు సాగర్, రాములు, వీరమల్లు, సమ్మయ్య, నాయకులు, అభిమానులు పాల్గోన్నారు.

## అక్షయ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

**ప్రజాపక్షం/చొప్పదండి:** మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో గల అక్షయ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాలలో సరస్వతి దేవీ పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పూజ అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సంధర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ తమ్మడి కనకరాజు మాట్లాడుతూ వసంత పంచమి అనేది మాఘశుదద పంచమి రోజున జరుపుకునే పవిత్ర పర్వదినమని, వసంత రుతువు ఆరంభానికి ఇది సంకేతమని తెలిపారు. జ్ఞానం, విద్య, కళలకు ప్రతీక అయిన సరస్వతీదేవిని పూజించడం ద్వారా విధ్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి సాంస్కృతిక వేడుకలు మరిన్న జరిగి పిల్లల్లో విద్యా సంస్కారాలు పెరగాలని తల్లిదండ్రులు కోరారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి, విధ్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రూ.4 కోట్లతో పాఠశాలకు నూతన భవనాలు

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.4 కోట్లతో నూతన భవనాలు, వంట, భోజనశాలలు, సమావేశ మందిరం, రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులను చేపడుతున్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ తెలిపారు. పాఠశాలలో చేపడుతున్న నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో చేపట్టాలని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో వసంత పంచమి వేడుకలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ 1,రాఘవపట్నం 1,4 వ అంగన్వాడి కేంద్రాల్లో సరస్వతి దేవి జన్మదినాన్ని పురస్కరించుకొని వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సరస్వతి దేవి పూజ అనంతరం కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు కాసం రాజశేఖర్ ,కాసారపు భవాని అరవింద్ గౌడ్ పాల్గొని అంగన్వాడి టీచర్లు తో కలిసి మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు .ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ ,అంగన్వాడి కేంద్రాలే పిల్లలకు అక్షరాలు నేర్పే తొలి బడి అని ,ఇక్కడే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని అన్నారు . పిల్లలకు సమయానికి పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యంగా పెరుగుతారని ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తల్లిదండ్రులు కూడా పిల్లల ఆహారంపై శ్రద్ధ వహించాలని అన్నారు.రోజు అంగన్వాడి కేంద్రానికి పంపడం ద్వారా పిల్లలలో ఐకమత్యం పెరుగుతుంది .రోజు అంగన్వాడి కేంద్రానికి రావడం వలన నేర్చుకునే అక్షరాల వలన పిల్లలకు జ్ఞాపకశక్తి పెరుగుతుందని తెలిపారు . చదువు అనేది మనిషికి దేవుడిచ్చిన వరమని చదువు తోటే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ పూర్ గ్రామ సర్పంచ్ కాసం రాజశేఖర్ ,ఉప సర్పంచ్ సంగేమ్ రజిత తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్ ,ఉపాధ్యాయులు రమేష్ ,దుర్గ ,గాయత్రి ,రోహిణి ,యాస్మి న్ ,అంగన్వాడి టీచర్లు మ్యాడవరం స్వప్న, తిరుమల ఆశ కార్యకర్తలు రాధ, లక్ష్మి ,ఆయా లక్ష్మి ,రాఘవపట్నం గ్రామ సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి ,అంగన్వాడి టీచర్లు ఎస్ రమాదేవి,స్వప్న ,వి రమాదేవి,పంచాయతీ కార్యదర్శి నరేష్ ,వార్డు సభ్యురాలు జమున పిల్లలు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని ముత్య ంపేట గౌరెపల్లి గ్రామాలలో జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కాగా ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేపట్టారు. ఎన్నికల్లో ప్రజాప్రతినిధుల ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గౌరెపల్లి సర్పంచ్ ఏలేటి వెంకట్ రెడ్డి, ముత్యంపేట సర్ప ంచ్, తేలు నరేష్, ఉప సర్పంచ్ వంగ పోతయ్య, తోట రాజు కుమార్, పంచాయతీ కార్యదర్శి ముబిన్ ముత్యంపేట అంగన్వాడి టీచర్లు ఆమెటి శ్రీలత కృష్ణవేణి, లక్ష్మి ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మరిమడ్ల ఉప సర్పంచ్ శేఖర్



**ప్రజాపక్షం/కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో మరిమడ్ల గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ శేఖర్, వార్డు సభ్యులు భాస్కర్, రాజేందర్, రమేష్, శంకర్, గోవర్ధన్, సతీష్‌లతో పాటు 20 మందిని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అక్కెనపల్లి శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, విప్ ఆది శ్రీనివాస్‌లు చేస్తున్న అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీలో చేరామని, మరిమడ్ల గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సహకారం తీసుకుని ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దాత కమ్మర్‌పెల్లి మండల కేంద్రానికి చెందిన అమెరికా ప్రవసి అయిన తుమ్మల సతీష్ కుమార్ విజయలక్ష్మి దంపతుల సహకారంతో 25వేల రూపాయల విలువగల ఉచిత స్కూల్ బ్యాగులను స్కూలుకు అందజేసినట్లు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గుర్రాల విజయలక్ష్మి తెలిపారు. మేరకు బ్యాగులను మండల విద్యాధికారి బండారి మధు సర్పంచ్ శ్రావణ్ చేతులమీదుగా విద్యార్థులకు బ్యాగులను దాత అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్కూలు బ్యాగులను అందజేయడం శుభపరిణామమని దాత తుమ్మల సతీష్ విజయలక్ష్మి ని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సతీష్, బోడభాగ్య, హై స్కూల్ హెచ్ఎం భూ పతి, ఉపాధ్యాయులు వేణుగోపాల్, నరేష్, మంజునాథ్, వేదశ్రీ, అశోక్, రాజేంద్రప్రసాద్, స్వామి , భూలక్ష్మి , సుమతి, వనిత, ఉదయశ్రీ, రత్నమాల, గిరిజ పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమం వీరుడు సుభాష్ చంద్రబోస్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను టిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో ఉన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సుభాష్ చంద్రబోస్ ఒక స్వతంత్ర సమరయోధుడని కొనియాడారు. క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొని బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన వీరుడన్నారు. ఏ స్వతంత్ర సమరయోధునికైనా వర్ధంతి జయంతి ఉంటుంది కానీ నేతాజీకి మాత్రం ఓన్లీ జయంతి మాత్రమే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం కళచక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కళ చక్రపాణి, సెస్ డైరెక్టర్ దారుణం లక్ష్మీ నారాయణ, దారుణం అరుణ, మ్యాన రవి, సబ్బని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు




**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్‌లోని యూనివర్సల్ ఐఐటిజేఈఈ, నీట్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు. వేద పండితుల మంత్రచ్ఛోరణలతో తల్లిదండ్రులు, గురువుల ఒడిలో చిన్నారులు అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్‌లు మాట్లాడుతూ, చిన్న పెద్ద తేడాల్లేకుండా పుస్తకాలు, కలాలను శ్రీసరస్వతిదేవి అమ్మవారి దగ్గర పెట్టి ప్రత్యేక పూజలు చేసి ఆరాధిస్తారంటూ వసంత పంచమి విశిష్టత గురించి వివరించారు. ఈ పర్వదినాన ప్రజలు అభ్యాసం, సంగీతం, సృజనాత్మకత, జ్ఞానోదయం కోసం అధిదేవత శ్రీసరస్వతీ అమ్మవారి పుట్టినరోజున వసంత పంచమి వేడుకలను నిర్వహిస్తారన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు, తల్లిదండ్రులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సారంగాపూర్ అడవిలో కెమెరాకు చిక్కిన కొండగొరె

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా అటవీశాఖ అధికారి రవి ప్రసాద్, జగిత్యాల రేంజ్ అధికారి పద్మ రావు సారధ్యంలో నిర్వహిస్తున్న వన్యప్రాణుల లెక్కంపులో భాగంగా జనవరి 19 వ తేదీ నుండి జనవరి 25 వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలంలో డిప్యూటీ రేంజ్ అధికారి రవి కుమార్ ఆధ్వర్యంలో శాకాహార, మాంసాహార జంతువులకు సంబంధించిన సర్వేను శాస్త్రీయ పద్ధతిలో కొనసాగిస్తున్నారు. సారంగాపూర్ అడవులలో గుట్టల బోర్రెలు, నాలాలు, కుంటలలో తిరిగే జంతువుల పాదముద్రలు, గుర్తులను గుర్తిస్తూ ఫొటోలు తీస్తున్నారు. ఈ గణన లో భాగంగా అడవిలో వచ్చిన జంతువులు పరిగెత్తుతున్న కొండగొరె అందాలు కెమెరాకు చి క్కింది. ఈ సందర్భంలో సర్వే నిర్వహించిన అధికారులను జగిత్యాల జిల్లా అటవీ అధికారి రవి ప్రసాద్, జగిత్యాల రేంజ్ అటవీ అధికారి పద్మరావు సారంగాపూర్ అటవీ ప్రాంతంలో సర్వే నిర్వహించిన అధికారులను, సిబ్బందిని అభినందించారు.

## పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఫర్టిలైజర్‌సిటిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. పాఠశాల నిర్వహణ, సౌకర్యాలు, సమస్యల గురించి ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ వెంట రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ గాలిపెల్లి తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని స్థానిక అశోక్ నగర్ సెలెస్టియల్ హై స్కూల్లో కరస్పాండెంట్ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. సరస్వతి దేవి చిత్రపటాన్ని అలంకరించి అభిషేకాలు, హోమాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వసంత పంచమి నాడు సరస్వతీ దేవిని మాఘపంచమినాడు శ్రీపంచమి పేరిట ఆరాధిస్తారన్నారన్నారు. సర్వవిద్యలకూ ఆధారం వాగ్దేవే కనుక చిన్న పెద్ద తేడాల్లేకుండా పుస్తకాలు, కలాలు అమ్మవారి దగ్గర నుంచి ఆరాధిస్తారన్నారు. సంగీత నృత్యసాహిత్యాలకు కూడా ఈ దేవీ యే మూలం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ ఇందిర, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం/వీర్నపల్లి :** మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అరుణ్ కుమార్ ఆధ్యర్యంలో పిల్లలకు సాముహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసంత పంచమి శుక్రవారం రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం శుభ పరిణామం అని, భవిష్యత్తులో ఈ పిల్లలు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, ఉప సర్పంచ్ జక్కుల నరేష్, వార్డు సభ్యులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మమత, ఎంఈఓ శ్రీనివాస్, మండల నాయకులు, ఎంపిపిఎస్ హెచ్ఎం రజిత, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, నాగరాణి పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లు పరిశీలించిన ఎస్ఐ

**ప్రజాపక్షం/వీర్నపల్లి :** మండల కేంద్రంలోని శాంతి నగర్ గ్రామంలో ఈ నెల 28 నుండి 31 వరకు మూడు రోజుల పాటు జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను ఎస్ఐ వేముల లక్ష్మ ణ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని కమిటీ పెద్దలకు సూచించారు. జాతర జరిగే పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం, జాతరలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలస్ శాఖ తరుపున నిఘా ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బానోతు రాజునాయక్ తో పాటు ఆలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, గురువుల సమన్వయంతో భవిష్యత్

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** తల్లిదండ్రుల గురువుల సమన్వయంతోనే విద్యార్థులకు చక్కటి భవిష్యత్ ఉంటుందని ఎల్లారెడ్డిపేట కళాశాల ఇంచార్జ్ సత్యనారయణ,సీనియర్ ఉపన్యాసకులు పర్శరాములు అన్నారు. శుక్రవారం ఆయన సిసి టివి పర్యవేక్షణ, ఉచితంగా మెరుగైన విద్యను అందిస్తున్నమని కాన్ అకాడమి ఫిజిక్స్ వాలా, జేఇఇ, నీట్, ఎంసెట్, క్లాట్ మొదలగు పోటీపరీక్షలకు ప్రత్యేక తరగతులు చదువులో వెనుకబడిన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, విద్యార్థుల హాజరుకై ముఖగుర్తింపు హజరు వేయబడుతుందని తెలిపారు. పర్శరాములు, కవిత, చంద్రమౌళి, విష్ణుప్రసాద్, గంగాధర్, శ్రీనివాస్, రవిచంద్ర, గౌతమి, భూమక్క, మమత, సౌమ్య, విమల్‌కకుమార్ విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు, చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్:** బాలల హక్కులు, చట్టాలపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డితో పాటు ఐదుగురు సభ్యులు మర్రిపల్లి చందన, బి.అపర్ణ, గోగుల సరిత, ప్రేమలతా అగర్వాల్, బి.వచన్ కుమార్ శుక్రవారం కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని పిల్లల వార్డు, ఎన్ఐసీ కేంద్రం, మాతా శిశు కౌన్సిలింగ్ సెంటర్ సందర్శించారు. చింతకుంట అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న శుక్రవారం సభకు కమిషన్ సభ్యులు హాజరయ్యారు. కరీంనగర్ సఖి కేంద్రం, సప్తగిరి కాలనీలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని, ప్రభుత్వ అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేకుర్తిలోని మైనారిటీ వెల్ఫేర్ స్కూల్ పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో తల్లిపాల బ్యాంకు అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అంధులు, బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు తమకు రావలసిన దివ్యాంగుల పింఛను కోసం వారి వారి గ్రామాలకు వెళ్లకుండా ఇక్కడే పింఛన్ పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.
ఈ సమావేశంలో సిడబ్ల్యుసి చైర్పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి, డిసిపిఓ పర్వీన్, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, డిహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ శ్రీలత, సఖి అడ్మిన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.20 కోట్లతో గోయల్వాడ జాతర అభివృద్ధి

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోయల్వాడ వద్ద నిర్వహించే శ్రీసమ్మక్క, సారాలమ్మ జాతర అభివృద్ధికై రూ.1.20 కోట్లు వెచ్చించినట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కన్సింగ్ తెలిపారు. జాతర వద్ద చేపడ్తున్న సిమెంటు రోడ్డు నిర్మాణాలు, పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. గోదావరినది ఒడ్డున పునర్నిర్మాణం చేపట్టిన శివాలయంలో పూజలు చేశారు. జాతర వద్ద జరుగుతున్న ఏర్పాట్ల గురించి జాతర కమిటి ఛైర్మన్ గీట్ల శంకర్రెడ్డి, దేవదాయ, ధర్మదాయశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో బి.గంగయ్య, తహసీల్దారు తూము రవీందర్ పటేల్, ఐసీడీఎస్ సీడీపీవో అలేఖ్య పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరైన పనులు శూన్యం

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లాముత్తారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం మూడో సెంటర్ భవనం మరమ్మత్తులకు 2 లక్షల రూపాయల నిధులు మంజూరై సుమారుగా సంవత్సరం కాలం అవుతున్నప్పటికీ నేటి వరకు కూడా పనులు మాత్రం మొదలు పెట్టక శూన్యంగా ఉండడం పట్ల అధికారుల తీరుపట్ల గ్రామస్తులు అసహన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు నిధులను మంజూరు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ పనులు మొదలుకాకపోవడం, సకాలంలో పూర్తి కాకపోవడం, నిధులు దారి మళ్ళించడం వంటి సమస్యలను సూచిస్తుందని, దీనివల్ల అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఇదే విషయంపై పిఆర్ ఏఈ జగదీష్ ని వివరణ కోరగా అంగన్వాడి కేంద్రానికి నిధులు మంజూరైన విషయం వాస్తవమేనని అంగన్వాడి మరమ్మత్తుల పనులు కాంట్రాక్టర్ అప్పగించడం జరిగిందని కొద్ది రోజుల్లోనే పనులు పూర్తి చేస్తామన్నారు.

## నేతాజీ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/మల్యాల:** స్వతంత్ర సమరయోధుడు ఆజాద్ హింద్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి దారం ఆదిరెడ్డి, మల్యాల గ్రామ సర్పంచ్ బొట్ల జయప్రసాద్ ,మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పొనగంటి రమేష్ ,గౌతమ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడి యువత ఆ మహనీయుడి అడుగుజాడల్లో నడవాలని యువతకు సందేశాలు ఇచ్చారు.

## ప్రాణం విలువైనది.. బాధ్యతగా వ్యవహరించాలి!



**ప్రజాపక్షం/గోదావరిఖని :** ప్రతి ప్రాణం విలువైనదని, అందరూ బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలకు భద్రత ఉంటుందని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. శుక్రవారం రోడ్డు భద్రతే లక్ష్యంగా ఎన్టిపిసి టౌన్షిప్లో 'అరైవ్అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. సీపీతోపాటు పెద్దపల్లి డీసీపీ రామ్రెడ్డి, గోదావరిఖని ఎం.రమేష్లు పలు అంశాలపై ఎన్టిపిసి ఉద్యోగులు, కార్మికులు, యువకులు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలపై షార్ట్ ఫిలిమ్స్, ఆటపాటలతో ప్రదర్శనలు చేఉపట్టారు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల కారణంగా వాటి దుష్పరిణామాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా 'అరైవ్అలైవ్' వాల్ పోస్టర్లను ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్(ఆర్అండ్టి) చందన్ కుమార్ సమంత, పలువురు ఎన్టిపిసి ఉన్నతాధికారులతో కలిసి పోలీసు ఉన్నతాధికారులు ఆవిష్కరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామంటూ అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎన్టిపిసి ఈ.డి. మాట్లాడుతూ తమ సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత పాటించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సిహెచ్.శ్రీనివాస్, రామగుండం సీఐ ప్రవీణ్కుమార్, రామగుండం, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రాజేశ్వర్రావు, అనిల్ కుమార్, ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్కిరణ్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణిలు పాల్గొన్నారు.

## స్థలం కేటాయించి భవనం నిర్మించాలని వినతి



**ప్రజాపక్షం/అంతర్గాం :** తెలంగాణ మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల నిర్వహణకై పక్కా భవనం నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల తహసీల్దారు తూము రవీందర్ పటేల్ను శుక్రవారం కోరినట్లు ఎగ్లాస్పూర్ గ్రామ సర్పంచి జూపాక మమత శ్రీనివాస్, ఉప సర్పంచి లగిశెట్టి రాకేష్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు గ్రామంలో సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించేందుకు అనువైన భవనం, స్థలం లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రభుత్వ స్థలం కేటాయించి భవనం నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా చూడాలని కోరుతూ తహసీల్దారుకు వినతి పత్రం అందజేసినట్లు జూపాక మమత తెలిపారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ పాలక మండలి చేసిన తీర్మాణం ప్రతిని కూడ అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి వివరించి పరిష్కరించాలని కోరినట్లు వార్డు సభ్యులు తీగుట్ల నవీన్, విజయ కోట మాధవి, టి.దేవేందర్, బరుపటి చొక్కయ్య, ఆడెపు స్వరూప, పొట్ట సాగర్లు తెలిపారు.

## కలిసికట్టుగా పనిచేద్దాం....కాషాయ జెండా ఎగరేద్దాం



**ప్రజాపక్షం/కరీంనగర్:** బీజేపీకి మంచి వాతావరణం ఉందని, కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవిని కైవసం చేసుకోవడమే లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నేతలు పెద్ద ఎత్తున బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వారిని సాదరంగా ఆహ్వానించడంతోపాటు కలిసికట్టుగా పనిచేసి కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గెలిచే అవకాశమున్న చోట పార్టీ కార్యకర్తలకే టిక్కెట్లు ఇస్తామని పునరుద్ఘాటించారు. కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్స్ లో శుక్రవారం బీజేపీ నేతల సమావేశం జరిగింది. 24వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణరెడ్డి తన అనుచరులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. అట్లాగే 56వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తాటి ప్రభావతి తన అనుచరులతో కలిసి సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. అనంతరం జరిగిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లరమేశ్, సీనియర్ నేతలు ఓదేలు, వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్, డాక్టర్ పుల్లెల పవన్, బోయినిపల్లి ప్రవీణ్, గుజ్జ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా సమావేశానికి హాజరైన నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ ‹‹బీజేపీలో పార్టీ నిర్ణయమే ఫైనల్, పార్టీ కంటే పెద్దోళ్లు ఎవరూ లేరు. ఎవరున్నా లేకున్నా పార్టీ కొనసాగుతుంది. గతంలో ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉండే. ఇప్పుడు వరుసగా 3సార్లు అధికారంలో కొనసాగుతోంది అని చెప్పారు.

## పారమిత విద్యాసంస్థల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కొత్తపల్లి మండలం పద్మనగర్లోని పారమిత విద్యాసంస్థల్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. వసంత పంచమిని పురస్కరించుకుని వేదపండితులచే సరస్వతీ పూజ, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు వసంతపంచమి విశిష్టతను తెలియజేసే ప్రసంగాలు, గానాలు, నృత్యాలు చేశారు. ఈ సంధర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు విధ్యార్థులకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనూకర్రావు, ప్రసూన, రశ్మిత, రాకేష్, వినోద్ రావు, వియుయం ప్రసాద్, హనుమంతరావు, ప్రిన్సిపాల్స్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విధ్యార్థులున్నారు.

## శిశుమందిర్లో ఘనంగా అక్షరాభ్యాసాలు

**ప్రజాపక్షం/కొత్తపల్లిః** కరీంనగర్లోని శిశుమందిర్ హైస్కూల్లో సరస్వతీమాత పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. శంకర్ ఆర్యన్, రామస్వామిజీచే మాత పూజ, యజ్ఞం, చిన్నారులకు వేద మంత్రాల సాక్షిగా సుమారు 100 మందికిపైగా అక్షరాభ్యాసాలు నిర్వహించారు. పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి, పాఠశాల కార్యదర్శి కోల అన్నారెడ్డ, సలహా సమితి సభ్యులు తణుకు మహేష్, కమిటీ సభ్యులు, ఆచార్య బృందం పాల్గొన్నారు.

## 'ఐ.ఎ.ఎస్.' పదోన్నతులపై శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/అంతర్గాం :** భారత ప్రభుత్వ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నతాధికారులను సీనియారిటీ ప్రాతిపదికన ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్(ఐ.ఎ.ఎస్.) ఉన్నతాధికారులుగా పదోన్నతులు కల్పిస్తూ తెలంగాణ కేడర్కు నియామకం చేస్తూ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఉత్తర్వు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్లో పదొన్నతులు పొందిన ఐ.ఎ.ఎస్. ఉన్నతాధికారులు డి.మధుసూధన్ నాయక్, జి.వి.శ్యామ్ప్రసాద్లాల్లను కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పొట్యాల మాజీ సర్పంచి ఎదులాపురం నీరజ వెంకటేష్, గ్రామ నాయకులు తెలిపారు. ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసినట్లు తెలిపారు. గతంలో ఈ ఉన్నతాధికారులు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉత్తమ సేవలు అందించినట్లు వెంకటేష్ తెలిపారు.

## అంతర్గాంలో జాతీయ ఓటర్ దినోత్సవం

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, అధికారులు ర్యాలీ చేపట్టారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని అంతర్గాం తహసీల్దారు తూము రవీందర్ పటేల్ తెలిపారు. ప్రధాన చౌరస్తా వద్ద విద్యార్థులు, ప్రజలచే తహసీల్దారు రవీందర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సడెంక శ్రీమాన్, సర్వేయర్ లలిత, శ్రీనివాస్, ఎ.సుమలత్ల, శైలజ, పులి సతీష్, జి.వేణు, మర్రి శంకర్స్వామి, వినోద, బి.పుష్పలత, పి.రాజకుమార్, ఎన్.శ్రీనివాస్, కె.పోచం, శోభ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూకపెల్లిలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం నూకపెల్లి జ్ఞాన ధ్యాన సరస్వతి అమ్మ వారి ఆలయంలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా కొనసాగాయి.తెల్లవారు జాము నుండే అమ్మ వారిని విద్య జ్యోతిగా అలంకరించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి సరస్వతి దేవిని దర్శించుకున్నారు. ఉదయం నుండే మల్యాల మండల,జగిత్యాల మండల పరిసర గ్రామాల భక్తులు తమ చిన్నారులతో కలిసి ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకుని అక్షరాబ్యాసాలు చేయించుకున్నారు.అనంతరం అమ్మ వారి ప్రసాదంగా అన్న దాన కార్యక్రమం లో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఎన్నికల విధులను నిబంధనలు పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి,**
**కలెక్టర్ కుమార్ దీపక్**

**ప్రజాపక్షం / నస్పూర్ :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఎన్నికల అధికారి శంకర్ తో కలిసి కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియ నామినేషన్ దశ నుండి ఓట్ల లెక్కింపు వరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, రిటర్నింగ్ అధికారుల హ్యాండ్‌బుక్ ప్రకారం పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో అభ్యర్థులు సమర్పించే పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, లోపాలు ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, హెల్ప్‌డెస్క్‌లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం పాటిస్తూ చెక్‌లిస్ట్‌ను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది నియామకం, ఎన్నికల సామగ్రి పంపిణీ, బ్యాలెట్ పేపర్లు, గుర్తుల కేటాయింపు వంటి అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఒక వరం

**సర్పంచ్ బొట్టుపల్లి కృష్ణవేణి**

**ప్రజాపక్షం / పెంచికల్ పేట్ :** నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు ఒక వరమని సర్పంచ్ బొట్టుపల్లి కృష్ణవేణి పేర్కొన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలంలోని దరోగ పల్లి గ్రామంలో శుక్రవారం ఆమె ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామానికి చెందిన టెకం యశోద, బుర్రి కన్నక్క, నాయిని పేంటు బాయిలకు ఇళ్లు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. నిర్మాణ పనుల పురోగతిని బట్టి లబ్ధిదారులకు దశలవారీగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని ఆమె వివరించారు. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్, మల్లేష్, మహేష్, ప్రవీణ్, వార్డు సభ్యులు సుధాకర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎస్‌వి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**ప్రజాపక్షం / రెబ్బన :** జ్ఞానప్రదాయని చదువుల తల్లి సరస్వతీ దేవి ఆశీస్సులు విద్యార్థులందరిపై ఉండాలని ఎస్‌వి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు దీకొండ సంజీవ్ కుమార్ ఆకాంక్షించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండలంలోని సాయి విద్యాలయం ఎస్‌వి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు జంగమాచార్యులు, సిర్పూర్ మఠం గురవయ్య సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దీకొండ విజయ్ కుమారి, బిఆర్ఎస్ నాయకులు మన్యం పద్మ, ఎంఎస్ బిఈడి కళాశాల అధ్యాపకురాలు ఏరువాక సుజాత, ఉపాధ్యాయులు శ్రీనివాస్, లిల్లికుట్టి, నవ్య, మేఘన, రాజేశం, నర్మదా, లక్ష్మి, మంజు, మహేష్, విలాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జూనియర్ కళాశాలలో ఘనంగా తల్లిదండ్రుల సమావేశం

**ప్రజాపక్షం / తిర్యాణి :** విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు సిద్ధం కావడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని తిర్యాణి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. తిర్యాణి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ రాబోయే పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తల్లిదండ్రులు ఇంటి వద్ద ప్రోత్సహించాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన మానసిక స్థైర్యాన్ని అందించాలని, అందుకు తల్లిదండ్రుల సహకారం తప్పనిసరని అనిల్ కుమార్ వివరించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న వివిధ సదుపాయాలు, అవకాశాల గురించి ఈ సందర్భంగా వివరించారు. అధ్యాపకులు రాబోయే పరీక్షలకు అవసరమైన ప్రిపరేషన్ విధానాలు, విజయవంతమైన విద్యార్థుల సక్సెస్ స్టోరీల గురించి అవగాహన కల్పించారు.




## జాతీయ స్థాయి రైఫిల్ విజేతకు ఘన సన్మానం

**ఐఎన్‌టియుసి కేంద్ర సీనియర్**
**ఉపాధ్యక్షులు జెట్టి శంకర్‌రావు,**

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** జాతీయ స్థాయి షూటింగ్ పోటీలలో స్వర్ణ పతకం సాధించి అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన మోరే నాతనియల్ యువతకు ఆదర్శప్రాయుడని ఐఎన్‌టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్‌రావు కొనియాడారు. గోవాలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి ఎయిర్ గన్, పిస్టల్2025 పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన నాతనియల్ ను ఐఎన్టియుసి నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. యూనియన్ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు శ్రీరాంపూర్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.భారతదేశం గర్వించదగ్గ షూటర్ గా ఎదిగి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని శంకర్‌రావు పేర్కొన్నారు.



థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ లో జరగనున్న అంతర్జాతీయ షూటింగ్ పోటీలలో పాల్గొననున్న నాతనియల్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం కేంద్ర నాయకులు, బెల్లంపల్లి రీజియన్ ఇన్చార్జి కాంపల్లి సమ్మయ్య విజేతకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర నాయకులు కలవేణ శ్యామ్, భీమ్ రవి, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, తెలంగాణ ఎయిర్ గన్ అసోసియేషన్ సెక్రటరీ భువనేశ్వరి, స్టేట్ సెక్రటరీ శైలేందర్, సంతోష్ రాథోడ్ పాల్గొన్నారు.

## అక్రమ విద్యుత్ లైన్‌అలైన్‌మెంట్‌పై చర్యలు తీసుకోవాలి

**బాధితుడు కొడారి ఐలయ్య యాదవ్**

**ప్రజాపక్షం / చెన్నూరు :** నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన 33 కెవి విద్యుత్ లైన్ అలైన్‌మెంట్ వల్ల తన కుటుంబ భద్రతకు ముప్పు ఏర్పడిందని బాధితుడు కొడారి ఐలయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి ముందస్తు అనుమతులు, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లేకుండానే ప్రైవేట్ వెంచర్‌కు లాభం చేకూర్చేలా ఈ అలైన్‌మెంట్ మార్చడం వెనుక అధికారుల హస్తం ఉందని విమర్శించారు. ప్రమాదకరమైన 33 కెవి లైన్‌ను నివాస ప్రాంతాల మధ్య ఏర్పాటు చేయడం వల్ల తన ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని ఐలయ్య యాదవ్ పేర్కొన్నారు. పద్మనగర్‌ను ఆనుకొని ఉన్న వెంచర్‌లో నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను తగ్గించి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలపై సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరగా, అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చి తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమ విద్యుత్ లైన్ తొలగించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**ప్రజాపక్షం / పెంచికల్ పేట్ :** చదువుల తల్లి సరస్వతీ దేవి దీవెనలు విద్యార్థులపై ఎల్లవేళలా ఉండాలని ప్రముఖ వ్యాపారవేత్త చిల్వేరు భాస్కర్ ఆకాంక్షించారు. వసంత పంచమి పురస్కరించుకొని పెంచికల్ పేట్ జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతీ దేవి చిత్రపటానికి పూజలు చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆయన తన స్వంత ఖర్చులతో ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## మహ్మద్‌నగర్‌లో సుభాష్‌చంద్రభోస్ జయంతి

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మహ్మద్‌నగర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విశ్వహిందుపరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్‌చంద్రభోస్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశ ఔన్నత్యాన్ని పెంపొందించడం కొరకు ఆయన ఎనలేని సేవలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందు పరిషత్ త్రిఖండ సంఘటన మంత్రి వినోద్‌కుమార్, భజరంగ్‌దళ్ సంతోష్, యాదగిరి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మధుసూధన్‌రావు, స్కూల్ యాజమాన్యం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్‌లో ఓటర్ ప్రతీజ్ఞ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండలస్థాయి అధికారులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఓటర్‌ప్రతీజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్, మండల ప్రజాపరిషత్ అధికారి, మండల విద్యాశాఖ అధికారి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించేలా ఓటర్ ప్రతీజ్ఞ చేయించారు. వసంత పంచమి సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహానికి పూజలు చేశారు. పాఠశాలలో నిర్మాణంలో ఉన్న టాయిలెట్స్ బ్లాక్ ఇంకా పూర్తి కాకపోవడాన్ని గమనించి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెల్లారు.పాఠశాలలో మౌళిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డీసీసీ చైర్మెన్ అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

## ఘనంగా అక్షరాభ్యాస వేడుకలు

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** జ్ఞానప్రదాయిని సరస్వతీ దేవి ఆశీస్సులు విద్యార్థులందరిపై ఉండాలని బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ ఆకాంక్షించారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఆదర్శ్ నగర్, ద్వారకా నగర్‌లలో ఉన్న శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శిశుమందిర్ పాఠశాలల్లో విద్యాబోధనతో పాటు సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేయడం అభినందనీయమని అతిథులు పేర్కొన్నారు. ఇందూరి వెంకటేశం, మైలారపు మురళీధర్, హనుమండ్ల రాజన్న, దెబ్బటి శ్రీనివాస్, కంభంపాటి సంతోష్, భారతి, వాసవి సేవాదళ్ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రెయిన్‌బో స్కూల్‌లో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం / రెబ్బన :** ఒత్తిడి లేని చదువును అందించడమే ధ్యేయంగా రెయిన్‌బో స్కూల్ పనిచేస్తుందని పాఠశాల ప్రిన్సిపల్ సుమలత తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండలంలోని నారాయణపూర్ రెయిన్‌బో స్కూల్‌లో శ్రీ పంచమి సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. శ్రీ పంచమి పర్వదినం సందర్భంగా విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలి

**తహసీల్దార్ రహీముదిన్**

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని సిర్పూర్ టి తహసీల్దార్ రహీముదిన్ పేర్కొన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా ఓటు వేయాలని సూచించారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో కలిసి ఆయన ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా కోరారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా అయ్యప్ప ఆలయ రజతోత్సవాలు



ప్రజాపక్షం / మందమర్రి : ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సౌహార్ద్రాన్ని పెంపొందిస్తాయని మందమర్రి ఎంఆర్‌ఓ సతీష్ కుమార్ శర్మ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీహరిహర దేవస్థానం అయ్యప్ప ఆలయ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు మందమర్రి తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ధార్మిక సేవలు భగవంతునికి మరింత దగ్గర చేస్తాయని, వందలాది మంది భక్తులు ఒకేచోట చేరి అన్నదానంలో పాల్గొనడం మహాపుణ్యమని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దేవస్థాన కమిటీ సభ్యులను ఆయన ఘనంగా సన్మానించారు. ఉదయం ఆరు గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమైన వేడుకల్లో గణపతి హోమం, అయ్యప్ప స్వామికి విశేష అభిషేకాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు శరత్ శర్మ, సదానందం గురుస్వామి పూజాదికాలను శాస్త్రోక్తంగా పూర్తి చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. మధ్యాహ్నం అన్నమహాప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించగా వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు. అయ్యప్ప నామస్మరణ, భజనలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా
## మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ డి.శ్రీనివాస్ ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు .వారితో పాటు పట్టణ ముఖ్య నాయకులు భూమన్న, ఆనంద్, ఈశ్వర్ ,రమేష్, విజయ్, వరప్రసాద్,దత్తు పలువురు యువకులు బీజేపీలో చేరారు.ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్,సీనియర్ నాయకులు రావుల రాంనాథ్,పట్టణన అధ్యక్షుడు సుంకరి సాయి, నాయకులు శనిగరపు చిన్నయ్య, రంజిత్ ,బంటి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాపక్షం/లక్ష్మణచందా : వసంత పంచమి సందర్భంగా పీచర పాఠశాలలో మొదటి తరగతి ప్రవేశానికి ఉపాధ్యాయులు పిల్లలు తల్లిదండ్రులు,గ్రామ పెద్దల సమక్షంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.( ప్రసాద్, ఉపాధ్యాయులు ౦కర్,సునీత ,శ్రీదేవి, శ్వేత, విజయలక్ష్మి ,అమ్మ ఆదర్శ పాఠశాలఅ అధ్యక్షుడు,గ్రామ పెద్దలు,పాల్గొన్నారు.

## మున్నూరు కావు సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక

ప్రజాపక్షం/తానూర్ : మండలంలోని భోసి,గ్రామంలో శుక్రవారం మున్నూరు కావు సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడిగా చాదల్ శివకుమార్,ప్రధాన కార్యదర్శిగా బాయి నర్సింలు,కోశాధికారిగా కనకాపూర్ లక్ష్మణ్,ఉపాధ్యక్షుడిగా బుసి మురళి సహకోశాధికారిగా జక్క సాయినాథ్,కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..మూడు పర్యాయలుగా ఆరు సంవత్సరాల కాలంలో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కుల సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.సంఘం అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు శ్రమించి తన వంతు కృషి చేస్తానని అయన అన్నారు.

## కొరిటికల్ ఆలయంలో అక్షరాభ్యాస వేడుక

ప్రజాపక్షం/మామడః మామడ మండలం కొరిటికల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించి అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని కొనసాగించారు.సామాగ్రిని దాత మాజీ ఉపసర్పంచ్ కోంద్ర శిరీష అశోక్ అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాసర జ్ఞాన సరస్వతి అమవారిని దర్శించుకున్న : శైలజ రామయ్యార్



ప్రజాపక్షం/నిర్మల్ : బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని శుక్రవారం వసంత పంచమిని పురస్కరించుకొని,రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ దర్శించుకున్నారు.ఆలయ అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీకి స్వాగతం పలికారు.ఆలయంలో అమ్మవారికి ప్రతేక పూజలు చేశారు.శాస్త్రోత్తరంగా అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు.అర్చకులు ఆమెకు ఆశీర్వచనాలు,తీర్థ ప్రసాదాలు అందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ,ఎంతో ప్రఖ్యాతి చెందిన బాసర ఆలయానికి దర్శనానికి రావడం సంతోషకరమైన విషయమని అన్నారు.ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.వసంత పంచమి పర్వదినానికి సంబంధించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించామని పేర్కొన్నారు.రానున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేస్తామని వివరించారు.200 కోట్ల రూపాయల నిధులతో,బాసర అభివృద్ధికై మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు వివరించారు.బాసర దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల్,ముధోల్ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి,పవార్ రామారావు పటేల్,బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్,ఆలయ ఈవో అంజనాదేవి,ఇతర అధికారులు,తదితరులు ఉన్నారు.

## బాసరలో కనులపండువగా వసంత పంచమి వేడుకలు

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : చదువుల తల్లి కొలువై ఉన్న బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానంలో శుక్రవారం వసంత పంచమి వేడుకులు అత్యంత వైభవంగా జరిగాయి.వసంత పంచమి పురస్కరించుకుని ఆలయానికి భక్తులు పోటెత్తారు.ఈ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తన కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారిని దర్శంచుకున్నారు. అమ్మవారి దర్శనానికి ముందు,కలెక్టర్ తన కమారైకు ఆలయ మండపంలో శాస్త్రోక్తంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.అనంతరం జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆలయ అర్చకులు కలెక్టర్ దంపతులకు వేద ఆశీర్వచనాలు అందించి,అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.దర్శనం అనంతరం కలెక్టర్ ఆలయ క్యూలైన్లను పరిశీలించారు.క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులతో నేరుగా మాట్లాడి,దర్శన ఏర్పాట్లపై ఆరా తీశారు.ముఖ్యంగా చిన్న పిల్లలతో వచ్చే భక్తులకు పాలు,తాగునీరు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,వసంత పంచమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేశామని,భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకుని వెళ్లేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి అంజనా దేవి,తహసిల్దార్ పనవ్ చంద్ర,వివిధ శాఖల అధికారులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూ అక్రమణపై విచారణకు రాష్ట్ర ఎస్‌సి,ఎస్‌టి కమిషన్ చైర్మన్ రాక

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని పాక్‌పట్ల గ్రామంలో దళితుల భూముల అక్రమణ,సాంఘిక బహిష్కరణకు గురైన ఘటనపై విచారణ జరిపేందుకు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం నాడు గ్రామానికి రానున్నారు.గ్రామానికి చెందిన బాధితురాలు పుష్ప తదితరులు భూమిని గ్రామాభివృద్ధి కమిటి వి.డి.సి ముసుగులో రోడ్డు పేరుతో అక్రమించారని,ఈ అన్యాయన్ని ప్రశ్నించినందుకు దళితులపై సాంఘిక బహిష్కరణ విధించారని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,నిర్మల్ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ సంఘాల సభ్యులు,నాయకులు అందరూ ఈ విచారణకు హాజరు కావాలని నాయకులు కుంటోల్ల వెంకటస్వామి,కొంతం మురళీ,ఈరోళ్ళ పురుషోత్తం,దేవుళ్ల మధుకర్,కప్పకంటి సురేష్,అలుగు నరేందర్,రాజేశ్వర్,రత్నయ్య,తదితరులు కోరారు.



## ఆరేపెల్లి లో కబడ్డీ పోటీలు

ప్రజాపక్షం/మామడ : శ్రీశ్రీశ్రీ జగదాంబాదేవి,సంత్ సేవలాల్ మహారాజ్ జాతర సందర్భంగా మామడ మండలం ఆరేపెల్లి గ్రామంలో జాదవ్ మహేష్,జాదవ్ వినోద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను గ్రామ సర్పంచ్ జంగిలి రాజవ్వ మల్లయ్య యాదవ్,ఉప సర్పంచ్ జాదవ్ ప్రేమ్ సింగ్ ప్రారంభించారు.శ్రీ జగదాంబ దేవి సంత్ సేవాలాల్ యొక్క ఆశీస్సులు మనందరిపై ఉండాలని తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామస్తులు,గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో వసంత పంచమి వేడుకలు

ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శ్రీ సరస్వతి వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మస్కాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్,బీర్నంది జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జీఎల్వీ ప్రసాద్ ల ఆద్వర్యంలో ఆయా పాఠశాలల్లో వసంత పంచమి వేడుకలను పురస్కరించుకుని సరస్వతిదేవి విగ్రహానికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వసంత పంచమి ప్రాముఖ్యతను వివరించి,విద్యతోనే ప్రగతి సాధ్యమని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.

## గంగాపూర్ జాతరలో భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాపక్షం / రెబ్బన : గంగాపూర్ గ్రామంలో జరగనున్న బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. శుక్రవారం రెబ్బన మండలంలోని గంగాపూర్ గ్రామాన్ని సందర్శించి జాతర ఏర్పాట్లపై దేవాదాయ శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులతో సమీక్షించారు. అనంతరం బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చరిత్రను దేవాదాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతరకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్య నిర్వహణలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించాలి

జిల్లా కలెక్టర్ కె. హరిత

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : జిల్లాలోని ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల ఖచ్చితమైన సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల హెచ్ విభాగ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక పట్టివేత

ప్రజాపక్షం/తానూర్ : మహారాష్ట్రలోని ధర్మాబాద్ నుండి అక్రమంగా హైవ బండిలో తరలిస్తున్న ఇసుక బండిని రెవెన్యూ ఆర్ఐ నరేష్,సీనియర్ కిషన్,శుక్రవారం పట్టుకున్నారు.ధర్మబాద్ నుండి తానూర్ మీదుగా బైంసాకు వెళ్తున్న ఇసుక బండి తరలిస్తున్నారని రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందడంతో ముందుగానే బైంసా రోడ్డుపై కాపు కాసిన రెవెన్యూ సిబ్బంది అ ఇసుక బండి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ప్రజల హక్కులను రక్షించే కవచాలు పత్రికలు

ప్రజాపక్షం/ఖానాపూర్ : ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి పత్రికలు ప్రధానపాత్ర పోషిస్తాయని ఖానాపూర్ ఎంపీడీవో రమాకాంత్,ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు,అన్నారు.శుక్రవారం ఖానాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపక్షం పత్రిక 2026 క్యాలండర్‌ను ఆవిస్కరించారు.ప్రజాపక్షం దినపత్రిక ప్రజల నుంచి సమస్యలను తెల్సుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో కీలకంగా పనిచేస్తోందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఆపరేటర్ సాగర్,ఐకేపీ వీఓఏ రవీందర్,ప్రజాపక్షం పాత్రికేయులు దండు సతీష్,రాజు గోదురి ఉన్నారు.

## దివ్యంగుల ఉపకారణల కోసం దరఖాస్తుల స్వీకరణ

ప్రజాపక్షం/సారంగాపూర్ : 2024 2025 ఆర్థిక సంవత్సరనికి గాను నిర్మల్ జిల్లాలో మంజూరు అయిన దివ్యంగుల ఉపకారణాలకోసం అర్హులైన దివ్యంగులు దరఖాస్తు లు చేసుకోవాలని స్పందన దివ్యంగుల నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.మన నిర్మల్ జిల్లాకు కేటాయించిన ఉపకారణాలు మొబైల్ బిబినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు(6),హై బ్రిడ్ విల్ చైర్లు(2)ల్యాప్‌టపులు(7),ట్యాబ్‌లు '(9) ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ నెల 19 నుంచి 30వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలనిన అన్నారు.మరిన్ని వివరాలకు నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎఫ్ 17 లో ఉన్న సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలి.

## రేపటితో ముగియనున్న గురుకులాల గడువు

ప్రజాపక్షం/నేరడిగొండ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనార్టీ గురుకులాల సెట్ ఐదవ తరగతి,ఆరవ నుండి తొమ్మిదవ తరగతివరకు బ్యాక్ లగ్ ఖాళీల భర్తీకై,ఇప్పటివరకు అప్లై చేసుకున్న వారు ఏవైన మార్పులు చేర్పులు చేయాలనుకుంటే రేపటితో గడువు ముగియనున్నందున ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎవరైనా అప్లై చేసుకోని వారు దరఖాస్తు చేసుకోవాలని బుగ్గారం గురుకుల ప్రిన్సిపల్ కృష్ణవేణి,ఒక ప్రకటనలో తెలిపారు.

## రూరల్ హౌసింగ్ ఏఈగా రమ్యశ్రీ

ప్రజాపక్షం/ఆర్మూర్ : రూరల్ హౌసింగ్ ఏఈగా ధోనిగేనా రమ్యశ్రీ, గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకే రూరల్ హౌసింగ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న శృతి లయ ఆర్మూర్ అర్బన్ హౌసింగ్ ఏఈగా బదిలీ అయ్యారు. రమ్య మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సహకారంతో సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

## వసంత పంచమి

ప్రజాక్షం/భీమ్‌గల్ : మండలంలోని జడ్పీ హెచ్‌ఎస్ జాగిర్యాల్‌లో సరస్వతి మాతకు పూజలుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కళావతి, సర్పంచ్ ప్రసాద్, ఉపసర్పంచ్ రాజేశ్వర్, సభ్యులు రాజేశ్వర్, గంగాధర్, విఘ్నేష్, సుదర్శన్, శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.
బోధన్: వసంత పంచమిని పురస్కరించుకొని బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సరస్వతి మాత జన్మోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం, పూజ హోమ కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా చంద్రబోస్ జయంతి

ప్రజాక్షం/భీమ్‌గల్: మండలంలోని జాగిర్యాల్ గ్రామంలో స్వతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించామన్నారు. సర్పంచ్ గడాల ప్రసాద్, ఉపసర్పంచ్ చిన్నోల్ల రాజేశ్వర్, వీడీసీ సభ్యులు రమేష్, గోపి, మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీలు యువజన నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

### తహసీల్దార్ కృష్ణ

ప్రజాపక్షం/మోర్తాడ్: ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, దీనిని ప్రతి ఓటరు ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని మోర్తాడ్ తహసీల్దార్ కృష్ణ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది, స్థానిక తహసీల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. గిర్దావర్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేషన్లను ప్రారంభించిన డీజీపీ

ప్రజాక్షం/మాక్లూర్ : రాష్ట్ర డైరెక్టర్ జనరల్ పోలీస్ శివధర్‌రెడ్డి శుక్రవారం జిల్లాకు విచ్చేశారు. ఐజి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయన పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ నియోజకవర్గ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, బీజేపీ నాయకులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# దశల వారీగా ఆలయాల అభివృద్ధి

### ముధోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్

ప్రజాపక్షం/కుంటాల : కుంటాల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆలయాల అభివృద్ధికి దశల వారిగా కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.శుక్రవారం దౌనెల్లి,కుంటాల,గ్రామాల్లో ఆయన పర్యటించారు.పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు .దౌనెల్లి తండా నుండి మహారాష్ట్ర బార్డర్ వరకు రోడ్డు నిర్మాణం కోసం ఆర్.ఆర్.ఎమ్ ద్వారా రూ.కోటి 70 లక్షలు మంజూరు కాగా పనులను ప్రారంభించారు. కుంటాల లో శ్రీ గజ్జలమ్మ ఆలయ రాజగోపురం పనులకు దేవాదాయ శాఖ ద్వారా రూ 35 లక్షలు మంజూరు కాగా నిర్మాణ పనుల్ని ఎమ్మెల్యే పటేల్ ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ..దౌనెల్లి రోడ్డు ను ఆర్ అండ్ బీ లో చేర్చడం జరిగిందన్నారు.అంతర్రాష్ట్ర రోడ్ల కు అనుసంధానం గా ఉన్న రహదారుల అభివృద్ధి కి కృషి చేస్తానని చెప్పారు .దౌనెల్లి చెరువు అభివృద్ధికి రూ.35 లక్షలు మంజూరు



అయినట్లు చెప్పారు.గ్రామంలో సెల్ టవర్ త్వరలోనే నిర్మాణం అవుతుందని,చెక్ డ్యాం నిర్మాణం,శివాలయం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.గజ్జలమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను గ్రామస్తులు,ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు జక్కుల గజేందర్,మెట్టు రాజు,ఎంపీడీవో అల్లాడి వనజ,డీఈ తూకారం,ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి అండగా మేముంటాం

ప్రజాపక్షం/నేరడిగొండ : నేరడిగొండ మండలంలోని కుప్టి గ్రామంలో గురువారం అగ్ని ప్రమాదానికి కాలి బూడిదైన ఇంటిని కట్టుబట్టలతో ఉన్న కుటుంబాన్ని శుక్రవారం బోథ్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్ పరామర్శించారు.అనంతరం సంఘటనకు సంబంధించి వివరాలు తెలుసుకొని అధైర్య పడకండి అండగా మేముంటాం గుండె నిబ్బరంతో ఉండాలని ప్రభుత్వం ద్వారా అందే కాంపెన్సేషన్ అందజేస్తామని అన్నారు.ఆయనతో పాటు గ్రామ పెద్దలు పిఏసిఎస్ మాజీ చైర్మన్ మందుల రమేష్,గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లక్ష్మన్న,తదితరులు ఉన్నారు. గత సంవత్సరం ఒక్కరోజులో పెళ్లి కావలసిన కూతురు అకస్మాత్తుగా చనిపోవడం,కుటుంబంలో అనారోగ్య,సమస్యలు ఒక దరి తర్వాత ఒకరికి గుండె నిబ్బరంతో బ్రతుకు వెళ్ళదీస్తున్న సందర్భంగా గురువారం ఉన్న నీడ(ఇల్లు)



షార్ట్ స ర్క్యూట్‌తో కాలి బూడిదై కట్టుబట్టలతో మిగిలి ఉన్న పరిస్థితి ఈ సందర్భంగా అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ దయనీయ పరిస్థితిని అర్థం చేసుకొని సహాయ సహకారాలు అందించాల్సిందిగా గ్రామ పెద్దలు,బంధువులు కోరుతున్నారు.

# ఆస్పత్రి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు

ప్రజాపక్షం/బోధన్: నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లయన్స్ జనరల్ ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఫాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి లయన్స్ జనరల్ ఆస్పత్రిని ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ సలహాదారులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు లయన్స్ జనరల్ ఆస్పత్రిని ప్రారంభించారని అన్నారు. వారి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనరల్ ఆస్పత్రిలో వంద రూపాయాల ఓపితో వైద్య సేవలు అందించనున్నారని పేర్కొన్నారు. ఆస్పత్రిలో ఇద్దరు ఎండి ముగ్గురు ఎంబీబీఎస్ వైద్యులు నర్సింగ్ సిబ్బందితో 24గం



టల సేవలు అందించనున్నారని అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు చేస్తూ కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు ప్రజలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు అమర్నాథ్ రావు, విజయలక్ష్మీ, వి.లక్ష్మీ, బసవేశ్వర్ రావు, నరసింహారెడ్డి, ప్రకాష్ గుప్తా, నాగేశ్వర్ రావు, శ్రీనివాస్ రావు, కొడాలి కిషోర్, విజయ్ కుమార్, లయన్స్ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూగర్, షాదిఖానా నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/బోధన్: నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో ఉర్దూగర్, షాదిఖానా నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. 50లక్షల రూపాయాల వ్యయంతో ఉర్దూగర్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి పాల్గొన్నారు.



## కుల సంఘాలు సామాజిక బాధ్యతను మరువద్దు

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

ప్రజాపక్షం / నిజామాబాద్ రూరల్ : కుల సంఘాలు సైతం సామాజిక బాధ్యతను వహించాలని, మేరు సంఘం సామాజికసేవ, ఐక్యత, అభివృద్ధి దిశగా నిరంతరం కృషి అభినందనీయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ గుప్తా అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కులసంఘాలు, ప్రజల మధ్య సమన్వయం పెంచుతు, యువతను నాయకత్వం వైపు ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోసిస్తున్నాయని అన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల నగదడి అప్పుడే మొదలైంది.జిల్లాలోని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) కార్యాలయంలో రాబోయే ఎన్నికల కోసం కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పార్టీ వేగవంతం చేసింది.పార్టీ నిబంధనలకు అనుగుణంగా,స్థానిక వార్డుల నుండి పోటీ చేయాలనుకునే ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.23వ వార్డు అభ్యర్థిగా మహ్మద్ అజారుద్దీన్ దరఖాస్తు..ఈ కార్యక్రమంలో భాగంగా,నేడు 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మహ్మద్ అజారుద్దీన్ తన దరఖాస్తును పార్టీకి సమర్పించారు.ఆమ్ ఆద్మీ పార్టీ అనుసరిస్తున్న ప్రజాహిత సిద్ధాంతాలు,కేజ్రీవాల్ నాయకత్వంలోని అభివృద్ధి పనులకు ఆకర్షితుడినై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.తన వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా అజారుద్దీన్ పేర్కొన్నారు.అవినీతి రహిత పాలనే లక్ష్యం..సయ్యద్ హైదర్ అజారుద్దీన్ దరఖాస్తును ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ స్వయంగా స్వీకరించారు.సామాన్యుల పార్టీగా గుర్తింపు పొందిన ఆమ్ ఆద్మీ పార్టీ,ప్రజా సేవ చేయాలనే తపన ఉన్న అభ్యర్థులను ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని చెప్పారు.తెలంగాణ లో అవినీతి రహిత పాలన అందించడమేన తమ పార్టీ లక్ష్యమని,మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ బలమైన ముద్ర వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## లోకేశ్వరం కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం

ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గౌతమ్,అధ్యాపక సిబ్బందితో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు.కళాశాలలోని వసతులు ప్రభుత్వం పేద విద్యార్థుల కొరకు కల్పిస్తున్న సంస్కరణ లు డిజిటల్ తరగతులు ప్రయోగశాలలు క్రీడా సామాగ్రి,తదితర నివేదికలు పేరెంట్స్ ముందు ప్రిన్సిపల్,అధ్యాపక సిబ్బంది వివరించారు.అనంతరం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరుపుకొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## లోకేశ్వరం మండల సర్పంచుల చేయూత

ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు మానవత్వాన్ని చాటుకున్నారు.ఇటీవల గెలిచిన కుప్టి గ్రామ సర్పంచ్ ప్రమాదానికి గురయ్యారు విషయం తెలుసుకున్న లోకేశ్వరం మండల ఆయా గ్రామాల సర్పంచులు ఆయన ఆరోగ్యంగా ఉండాలని త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ 25వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మాజీ మంత్రి కేటీఆర్ కు నోటీసులు

ప్రజాపక్షం/ఖానాపూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఆరోపించారు.ప్రభుత్వం ప్రజలను సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేసిందని బిఆర్ఎస్ నాయకులు జాన్సన్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా,హామీలను నిలదీస్తారనే,ఉద్దేశ్య పూర్వకంగానే మాజీ మంత్రి హరీష్ రావు,కేటీఆర్‌లను విచారిస్తున్నారని అన్నారు.ప్రజల దృష్టిని మళ్లించలేరని,ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు.ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు.

## అంగన్వాడి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసాలు

ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసాలు నిర్వహించారు.అలాగే లోకేశ్వరం లోని జ్ఞాన సరస్వతి దేవికి పూజా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు,నిర్వహించారు.కేతడి కృష్ణారెడ్డి తల్లి అయినా కేతడి సురేఖ అంగన్వాడీ విద్యార్థులందరికీ పలక బలపాలను డొనేట్ చేయడం జరిగింది.విద్యార్థులకు పలకలు బలపాలు డొనేట్ చేయడం చాలా మంచిదని,విద్యాదానం మహాదానమని ఈ సందర్భంగా నరసింహాస్వామి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మీనా, సర్పంచ్ కపిల్ సౌజన్య,వైష్ణవ అర్చక,పురోహితుడు నరసింహాస్వామి అంగన్వాడీ టీచర్లు సురేఖ,విజయ,కల్పన,లతామత్తమ్మ లు పూజా కార్యక్రమం నిర్వహించారు.అంగన్వాడీ ఆయాలు గంగామణి పూజ అంగన్వాడీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి ఓటు ఆయువుపట్టు

## తహసీల్దార్ దత్తాత్రి

**ప్రజాపక్షం/ఎడపల్లిః** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ దత్తాత్రి పిలుపునిచ్చారు. శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఓటు హక్కుపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు విలువను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డిటీ అనూష, ఎంపీఓ హన్మోహన్ శాస్త్రీ, సెక్రెటరీ నాగరాజు, బిఎల్ఓలు, కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొరిల్లా డ్రెస్ సూట్ బహుకరణ

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని గర్జనపల్లి గ్రామంలో గొరిల్ల డ్రెస్ సూట్‌ను గ్రామ సర్పంచ్ రాకేష్ గౌడ్‌కు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ వితరణ చేశారు. వివరాల్లోకి వెళితే కోతుల బెడదను నివారించడం కోసం వినూత్న ప్రయత్నం చేసిన ప్రశాంత్ యూట్యూబ్ ద్వారా సేకరించిన సమాచారంతో ఆన్లైన్ ద్వారా దాదాపు మూడు వేల విలువగల గొరిల్లా డ్రెస్ సూట్‌ను కొనుగోలు చేశారు. దీని ద్వారా గ్రామ పంచాయితీ సిబ్బందికి ఈ డ్రెస్ వేసి వీధుల వెంట తిప్పి కోతుల్ని తరిమేందుకు ఉపయోగించవచ్చని తెలిపారు. కొతుల బెడద గుర్తించి వాటి వలన ఎవరు ఇబ్బంది పడకుండా ఉండేందుకు వినూత్నంగా ఆలోంచించిన ప్రశాంత్‌ను పలువురు అభినందించారు. వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్, వర్ష కొండ, ఇబ్రహీంపట్నం గ్రామాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి యువజన సంఘాలు నాయకులు, ప్రజాప్రతినిధులు,వర్షకొండ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి సర్పంచ్ ఫోన్ కంటి చిన్న వెంకట్, ఇతర నాయకులు, తిమ్మాపూర్ గ్రామంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఆ గ్రామ ఉపసర్పంచ్ ముక్కెర సతీష్ మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మి రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, వార్డు సభ్యులు కల్లెడ రాజశేఖర్, బొమ్మన గణేష్ ,సేవాదళ్ మండల అధ్యక్షుడు సొల్లు ముత్యం ,మాజీ ఎంపీటీసి గూడ రాజారెడ్డి,హరిదాసు,తిమ్మని సురేష్ ,గూడ గంగారెడ్డి,గంగాధర్,రాజారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి పిహెచ్‌సిలో పారిశుధ్ధ్య పనులు పూర్తి




**ప్రజాపక్షం/ఎడపల్లిః** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనకాల పారిశుధ్ధ్య లోపంపై ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు సానుకూలంగా స్పందించారు. అడవిని తలపిస్తున్న ఎడపల్లి పిహెచ్‌సి.. అధికారుల నిర్లక్ష్యంపై సిబ్బంది ఆగ్రహం అనే శీర్షికన వెలువడిన వార్తతో గ్రామ పంచాయతీ యంత్రాంగం కదిలింది. ఆస్పత్రి వెనుక భాగంలో పిచ్చి మొక్కలు పెరిగి, ఎండుటాకులతో అడవిలా మారిన ప్రాంతాన్ని అధికారులు గురువారం పరిశీలించారు. అనంతరం బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో పిచ్చి మొక్కలను, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి ప్రాంగణాన్ని శుభ్రం చేయించారు. నిప్పు పెట్టిన ప్రదేశంలో మంటలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. వార్త ప్రచురితమైన వెనువెంటనే స్పందించి, ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేయించినందుకు పిహెచ్‌సి సిబ్బంది, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను అధికారు దృష్టికి తీసుకెళ్లిన ప్రజాపక్షం పత్రికకు, తక్షణమే స్పందించి పారిశుధ్ధ్య పనులు చేపట్టిన గ్రామ పంచాయతీ అధికారులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కళాశాలలో నాటిన చెట్లను చూసిన ప్రతి ఒక్కరికి స్ఫూర్తినియ్యాలి

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలలో పెంచిన చెట్లల్లో ఉపయోగపడే ఒక చెట్టును తల్లి చెట్టుగా నిర్ధారించి శుక్రవారం నాడు ఈ కార్యక్రమం చేసుటకు ప్రభుత్వం నిర్ణయించినందున జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్.కే.ఎన్.ఆర్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో అటవీశాఖలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న మహేష్, జగిత్యాల గ్రామీణ మండల పంచాయతీ అధికారి విధులు నిర్వహిస్తున్న రవి బాబు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్ ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహేష్ మాట్లాడుతూ :చెట్ల వల్ల కలిగే లాభాలను తెలుపుతూ కళాశాలలో సెలెక్ట్ చేసిన రాగి, వేప చెట్టు యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా చెట్లను నాటాలి చెట్లను కాపాడాలి అని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహేష్ తెలియజేసినారు.

**గ్రామీణ మండల పంచాయతీ అధికారి రవిబాబు మాట్లాడుతూ :** ప్రభుత్వపరంగా కళాశాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం గర్వకారణమని విద్యార్థి దశలోనే తల్లిని ప్రేమించినట్టుగా చెట్టును కూడా ప్రేమించాలి అనే సంకల్పంతో కార్యక్రమం జరపడం అభినందనీయమని మండల పంచాయతీ అధికారి రవిబాబు తెలిపారు. కళాశాలకు వస్తూ ఉంటే ఈ చెట్టును చూసి ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తాయని, కావాలని తల్లిని జ్ఞాపకం తెచ్చుకోవాలని తద్వారా ఉపన్యాసకులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని ప్రయోజకులు కావాలని మండల పంచాయతీ అధికారి రవిబాబు అన్నారు. పంచాయతీరాజ్ శాఖ తరపున తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలు పెంచి నాటడం జరుగుతుందని తద్వారా తెలంగాణ మొత్తం పచ్చదనంతో సస్యశ్యామలంగా ఉందని వారు తెలియజేశారు. విద్యార్థులు అందరూ కూడా చెట్లను నాటడం, ఒక ఎత్తు అయితే చెట్లను సంరక్షించడం అంత కంటే ముఖ్యమని జగిత్యాల గ్రామీణ మండల పంచాయతీ అధికారి రవిబాబు తెలియజేశారు.

**జగిత్యాల ఎస్.కే.ఎన్.ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా. అశోక్ మాట్లాడుతూ :** జగిత్యాల ఎస్.కే.ఎన్.ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రారంభమైనప్పుడు దాదాపు 65 సంవత్సరాల క్రితం నాటిన చెట్టు అని అందుకే దీనిని ప్రాముఖ్యంగా తీసుకోవడం జరిగిందని ఇంతకు పూర్వం కళాశాలలో ఉన్న గ్రీనరీకి రాష్ట్ర ప్రభుత్వం అవార్డు కూడా ఇచ్చిందని దీనికి గతంలో చెట్లు నాటిన విద్యార్థులకు నాటిన మొక్కలను సంరక్షించిన విద్యార్థులకు కళాశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాలకు ఎవరు వచ్చినా కళాశాల పచ్చని తోరణం గల ప్రాంతంగా ఉండాలని పచ్చదనంతో మంచి వాతావరణంలో కళాశాల ఉన్నదని కళాశాలకు వచ్చిన ప్రముఖులందరూ అభినందిస్తున్నారని జగిత్యాల ఎస్.కే.ఎన్.ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా.అశోక్ తెలియజేశారు.

**కళాశాల ఉపన్యాసకులు కో ఆర్డినేటర్ ఆడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ :** విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ చెట్టు యొక్క ఈ కార్యక్రమం యొక్కప్రాముఖ్యతను తెలియజేస్తూ వసంత పంచమి రోజున ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టడం అవకాశం కల్పించిన ప్రభుత్వానికి మరియు రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలులనుకళాశాల ఉపన్యాసకులు కో ఆర్డినేటర్ ఆడెపు శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపాకులు, సిబ్బంది, విధ్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల సన్నద్ధతలో తల్లిదండ్రులదే కీలక పాత్ర,కళాశాల ప్రిన్సిపల్ మల్లయ్య



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలకు సిద్ధం చేయడంలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మల్లయ్య పిలుపునిచ్చారు .శుక్రవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మల్లయ్య మాట్లాడుతూ ,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని ,అప్పుడే కళాశాలను ఉత్తమ స్థానంలో నిల్పగలమని పేర్కొన్నారు .పరీక్షల సమయం దగ్గరకు వచ్చిందని తల్లిదండ్రులు వారికి పని చెప్పకుండా వారు చదువుకునేలా ప్రోత్సహించాలని ప్రభుత్వం ఇంటర్ బోర్డ్ విద్యార్థుల కోసం కళాశాలలో టీవీ ప్యానెల్స్ సీసీ కెమెరాలు ఆన్లైన్ బోధన పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాయని అందుకు ప్రభుత్వం అందించే ఈ సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం తల్లిదండ్రులు తమ విద్యార్థుల యొక్క హాజరు మరియు మార్కులను అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు.ఇదే కళాశాలలో చదివి ఇంజనీరింగ్ ,మెడికల్ సీట్లు సాధించి ఉద్యోగాలు పొందిన విద్యార్థులను వారి తల్లిదండ్రుల ముందు సన్మానించారు.కళాశాల అధ్యాపకులు ప్రసాద్,తిరుపతి,బాలరాజు,శ్రీనివాస్, రాంప్రసాద్, నాగలక్ష్మి ,రాజు ,రత్నాకర్,రాజశేఖర్ ,రమేష్,విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు .

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో జనని యూత్ సోసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సుభాష్ చంద్ర బోస్ జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచి జ్యోతి శంకర్, వార్డు సభ్యులు చంద్రకాంత్, మహేష్, అశోక రాజు, హన్మండ్లు, వీడీసీ ఛైర్మన్ గంగాధర్, మాజీ సర్పంచి మారయ్య, మాజీ ఉప సర్పంచి శ్రీనివాస్, గ్రామ పెద్దలు భాస్కర్ రెడ్డి, సాయిలు, ధర్మయ్య, జనని యూత్ సభ్యులు పవన్, బాలు, రామ్, సతీష్, గంగాధర్, శంకర్ పాల్గొన్నారు.

**ఎడపల్లిః** ఎడపల్లి మండల వ్యాప్తంగా శుక్రవారం వసంత పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, ఆలయాలు, ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నాయి. వసంత పంచమిని పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సరస్వతీ అమ్మవారికి విశేష అర్చనలు నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారాతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం నీటి ట్యాంకు నిర్మాణం

## సర్పంచ్ అనురాధ

**ప్రజాపక్షం/ఎడపల్లిః** ఆలయానికి వచ్చే భక్తులకు నీటి సౌకర్యం కల్పించేందుకు జాన్కంపేట్ గ్రామానికి చెందిన జానకీ బాయి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం అభినందనీయమని జాన్కంపేట్ గ్రామ సర్పంచి సుంచన కోట అనురాధ అన్నారు. శుక్రవారం గ్రామంలోని మహాలక్ష్మీ ఆలయ పరిసరాల్లో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి గ్రామ సర్పంచి అనురాధ, ఉప సర్పంచి కృష్ణ, గ్రామ పెద్దలు కలిసి భూమి పూజ పనులు ప్రారంభించారు. అనంతరం సర్పంచి మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన 20002001 బ్యాచ్‌కు చెందిన జానకి బాయి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. అందులో భాగంగానే మహాలక్ష్మీ ఆలయం వద్ద ట్యాంక్ నిర్మాణానికి పనులు ప్రారంభించారన్నారు. యూత్ సభ్యుల సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జానకిబాయి యూత్ అసోసియేషన్ సభ్యులు, కరుణాకర్, పోశెట్టి, మహేష్, అకారం సాయిలు, భాస్కర్ రాజలింగం, సురేష్, పవన్, స్వయం భూ శివాలయం అధ్యక్షులు ఉప్పు సురేష్, రాధా కిషన్ గౌడ్, సుదర్శన్, మిద్దె పోశెట్టి యువకులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థలలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించాలి

**ప్రజాపక్షం/మోర్తాడ్ః** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉత్తరం రావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలలో భారత రాజ్యాంగా పీఠికను విద్యాసంస్థలలో ప్రతి నిత్యం విద్యార్థులచే చదివించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుక్రవారం మోర్తాడ్ మండల డిఎస్‌పి అధ్యక్షుడు ఉమేష్ మహారాజ్ ఉత్తరాలు పంపించారు. అలాగే జనవరి 26న జాతీయ జెండా ఆవిష్కరణలో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్, చిత్రపటం, భారత రాజ్యాంగ పుస్తకం (చిత్రపటం)ను, ప్రతిరోజు విద్యా సంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్థన స్థానంలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించాలని, ప్రభుత్వం జీవో విడుదల చేయాలని ఆయన సీఎం కి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి ముత్యంపేట, సంగెం శ్రీరాంపూర్ గ్రామాలలో వసంత పంచమి ని పురస్కరించుకొని సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సర్పంచులు తేలు నరేష్,డప్పుల పద్మ నరసయ్య, పాతకాల మానస కిరణ్, ఉపసర్పంచ్ వంగ పోతయ్య,ప్రజా ప్రతినిధులు దేవర సురేష్ రావు, మోర్తాడ్ సాయన్న,సురేష్ అంగన్వాడి టీచర్లు రజిత శ్రీలత లక్ష్మి ,పంచాయతీ కార్యదర్శులు ముబిన్ ,విజయ్ తదితరులు ఉన్నారు.

**వీర్నపల్లి:** స్వాతంత్ర్య సమరయోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల నాయకులు నేతాజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశం కోసం నేతాజీ చేసిన సేవలు గుర్తుచేసుకుని, స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయని గొప్ప మహనీయులని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లారపు జోత్స్న అరుణ్ కుమార్, ఎస్ఐ వేముల లక్ష్మణ్ తో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.